ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 20.06.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఓటర్ల జాబితాను పారదర్శకతతో నిర్ధారించేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026ను కఠినంగా అమలు చేయాలని తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
2. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్లో 1-డే కౌంట్ డౌన్ ఈవెంట్ ఈరోజు ఘనంగా జరిగింది.
3. బాల్య వివాహాలు, వేధింపులను నిర్మూలించి, తెలంగాణను సురక్షిత రాష్ట్రంగా మార్చేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క కోరారు.
4. ఈ వానకాలం సీజన్లో రైతులు సాగు చేసుకునేందుకు కొరత లేకుండా ఎరువులను సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.
5. గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సాధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళా సాధికారత, పారదర్శక పాలనకు సాక్ష్యంగా నిలిచాయని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు.

------------------------------

**SIR – 2026**

ఓటర్ల జాబితాను పారదర్శకతతో నిర్ధారించేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026ను కఠినంగా అమలు చేయాలని తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

అధికారులను ఆదేశించారు. జూన్ 25 నుంచి బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి గణన పత్రాలను పంపిణీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే సుమారు 80 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, కొత్త ఓటర్లు జూలై 25 వరకు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించనున్నది.

**PTC/HYD**

------------------------------

**YOGA DAY**

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో 1-డే కౌంట్ డౌన్ ఈవెంట్ ఈరోజు ఘనంగా జరిగింది. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహిస్తుందని, యోగా ద్వారా వివిధ ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని అన్నారు.

**PTC/HYD**

------------------------------

**యోగా - సిరిసిల్ల**

యోగా అద్భుతమైన ప్రక్రియ అని ఈ ప్రపంచంలోనే అన్ని వైద్య విధానాల కెల్లా యోగ ఉత్తమమైనదని రాజన్న సిరిసిల్ల జిల్లా యోగా గురవు పల్లికొండ గంగాధర్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ.....

**బైట్ - యోగా గురూజీ పల్లికొండ గంగాధర్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

------------------------------

**యోగా - మెదక్**

యోగా సాధనతో శారీరక దృఢత్వాన్ని పొంది ఆరోగ్యంగా ఉంటారని మెదక్ జిల్లా యువజన సంఘాల క్రీడల అధికారి రమేష్ అన్నారు. రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

**<u>బైట్ - రమేష్</u>**

**పీటీసీ – మెదక్**

----------------------------------

**KTR**

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పాండురంగ అనే రైతు కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ఆదిలాబాద్ జిల్లాలోని పొన్న గ్రామాన్ని ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్ల ఈ సంఘటన జరిగిందని రైతులకు రుణమాఫీ, రైతు బంధు అందలేదని విమర్శించారు. ప్రభుత్వం ధాన్యం సేకరణపై చేస్తున్న వాదనలను ప్రశ్నిస్తూ... బాధిత కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారాన్ని కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**PTC/ADB**

-------------------------------

**RAMCHANDER RAO**

సింగరేణిలో భారీ బొగ్గు కుంభకోణాన్ని దాచిపెట్టేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావు ఆరోపించారు. 45 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు వివరాలకై విచారణ జరుపుతున్న నిజనిర్ధారణ కమిటీని అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని విమర్శించారు

**PTC/HYD**

-----------------------------

**కవిత**

అవినీతి పాలనను అంతం చేయటమే లక్ష్యంగా తమ పార్టీ పని చేస్తుందని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. ఈరోజు హనుమకొండ జిల్లాలో పరకాల, వరంగల్, హన్మకొండ లలో టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల హక్కులను కాపాడటం, మంచి పాలన అందించడం ద్వారా తెలంగాణను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని కవిత విమర్శలు చేశారు.

**పీటీసీ – వరంగల్**

----------------------------------

## BC HOSTELS

బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లతో ప్రజా భవన్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధి పెంచేందుకు స్టడీ సర్కిళ్లను సంస్కరించాలని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, బీసీ హాస్టళ్లలో పరిశుభ్రతను మెరుగుపరచడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, జూలైలో సాంప్రదాయ వృత్తుల ప్రదర్శనను నిర్వహించాలని అన్నారు.

**పీటీసీ/హైదరాబాద్**

----------------------------------

## DANASARI SEETHAKKA

మిషన్ వాత్సల్య, సక్షమ్ అంగన్‌వాడీ, మిషన్ శక్తిలపై హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సును స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. బాల్య వివాహాలు, వేధింపులను నిర్మూలించి, తెలంగాణను సురక్షిత రాష్ట్రంగా మార్చేందుకు

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. బలహీనమైన, అనాథ పిల్లల కోసం మిషన్ వాత్సల్య ప్రాముఖ్యతను చెబుతూ, సంఘటనలపై తక్షణమే స్పందించి, బాధితులకు కౌన్సెలింగ్ అందించాలని అధికారులను ఆదేశించారు.

**PTC/HYD**

--------------------------------

**FERTILIZERS BOOKING APP**

ఈ వానకాలం సీజన్లో రైతులు సాగు చేసుకునేందుకు కొరత లేకుండా ఎరువులను సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్" ను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లో పట్టాదారు పాసుపుస్తకం, పంట వివరాలను నమోదు చేస్తే రైతు పేరున ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియాను సరఫరా చేస్తామని అన్నారు.

**PTC/NLG**

--------------------------------

**LAXMAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత పన్నెండు సంవత్సరాలుగా సాధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళా సాధికారత, సంక్షేమం, పారదర్శక పాలనలో పురోగతికి సాక్ష్యంగా నిలిచాయని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం స్వానిధి, పీఎం ముద్రా యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన వంటి కార్యక్రమాలు ప్రతిష్టాత్మకమైనవని ఆయన ప్రస్తావించారు.

**PTC/HYD**

-----------------------------------

**D.K. ARUNA**

"అమ్మ పేరున" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటా కనీసం ఒక మొక్క నాటాలని మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె. అరుణ ప్రజలకు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా, కొత్తకోటలోని ఒక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, పాఠశాల మౌలిక సదుపాయాలను పరిశీలించారు. బాలికలకు విద్య ద్వారా సాధికారిత అందించే 'బేటీ బచావో-బేటీ పఢావో' వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రస్తావిస్తూ... తానూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నానని ఆమె తెలిపారు.

**పిటిసి/మహబూబ్ నగర్**

--------------------------------

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా బుగ్గ మాదరం గ్రామంలో నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనులను నీటి పారుదల, శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....394.10 కోట్ల రూపాయల వ్యయంతో 14,100 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కృష్ణా నది నుంచి 236 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసేలా ప్రాజెక్టు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.

**పీటీసీ – నల్గొండ**

----------------------------

**ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి**

రైతు బీమా కేవలం సంక్షేమ పథకం కాదని.. రైతు కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చే భరోసా అని కామారెడ్డి MLA కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. రైతుల కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని

నిర్వీర్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం LICకి చెల్లించాల్సిన రూ.441.23 కోట్ల ప్రీమియం బకాయిలను వెంటనే చెల్లించి, 7,606 రైతు బీమా క్లెయిమ్‌లు పెండింగ్‌లను పరిష్కరించాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

**పీటీసీ – కామారెడ్డి**

--------------------------------

**వరంగల్**

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు.

**పీటీసీ – వరంగల్**

-------------------------------

## SAREE DISTRUBUTION

హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పిటిసి/హైదరాబాద్**

------------------------------

**PM ODISHA VISIT:** Prime Minister Narendra Modi, accompanied by President Droupadi Murmu, visited her native village Pahadpur in Odisha on her 68th birthday. The Prime Minister offered prayers at revered tribal sacred groves and interacted with local residents, exploring exhibits of the region's rich tribal heritage and crafts. He also visited a Skill Development Centre and the SLS Memorial Residential School to encourage students. Later, both leaders attended a public function in Rairangpur marking two years of the state government, where development projects worth over ₹47,000 crore were launched. NSD 8

**FDC :** The government has banned the manufacture, sale and distribution of 16 fixed-dose combination (FDC) drugs for human use with immediate effect. The move follows a Supreme Court-directed review by an expert committee set up by the Drugs Technical Advisory Board, which found the drug combinations lacked therapeutic justification and could pose health risks. The banned products include certain dermatological, pain-relief, antispasmodic and antibiotic-based medicines. The Ministry of Health and Family Welfare said the action aims to ensure only safe, effective and scientifically validated medicines remain available. State drug regulators and enforcement agencies have been directed to strictly implement the ban. NSD 10

**NEET-UG 2026 :** The National Testing Agency conducted a nationwide mock drill involving over 2.5 lakh security personnel to ensure the smooth and secure conduct of tomorrow's NEET-UG 2026 re-examination. The exercise covers centers across 551 Indian cities and 14 cities abroad for more than 22.79 lakh candidates. A multi-layered security framework, including CCTV surveillance,

biometric verification, and GPS-tracked material movement, has been deployed for the pen-and-paper exam. NSD 7

**AMIT SHAH :** Union Home Minister Amit Shah inaugurated the Shri Ambabai Temple Development Project in Kolhapur, worth over ₹1,445 crore, in the presence of Maharashtra Chief Minister Devendra Fadnavis. The project aims to transform the historic temple precinct into a modern pilgrimage site while strengthening local religious tourism and preserving its cultural heritage. NSD 5



**INTERNATIONAL YOGA DAY :** The 12th International Day of Yoga will be celebrated globally tomorrow with the theme "Yoga for Healthy Ageing." Prime Minister Narendra Modi will lead the main national celebration at Kolkata's historic Red Road. Additionally, the Ministry of Culture is organizing events at 100 iconic domestic locations, while Indian Missions will coordinate celebrations across 2,500 worldwide venues. NSD 6

**YOGA DAY:** A grand International Yoga Day event was organized at Secunderabad Parade Grounds, drawing a massive gathering of the public, students, and representatives from various voluntary organizations. Telangana Governor Shivapratap Shukla, Union Minister G. Kishan Reddy, former Vice President Venkaiah Naidu, along with MPs Eatala Rajender and Laxman, BJP State President Ramchander Rao, and film actors Naveen Polishetty and Dimple Hayathi, actively participated in the yoga session. Union Minister Kishan Reddy stated that the event is held annually to promote well-being, emphasizing that regular yoga practice plays a vital role in preventing various health ailments. PTC/HYD 9

**KTR :** BRS Working President KTR visited Ponna village in Adilabad district to console the family of Pandurang, a farmer who recently died by suicide. Criticizing the Congress government, KTR alleged that administrative negligence led to the tragedy, noting that the family received neither farm loan waivers nor Rythu Bandhu benefits. Terming such instances "government murders," he demanded ₹25 lakh compensation and employment for eligible family members of deceased farmers while questioning the state's grain procurement claims. PTC/Adilabad 7

**FERTILIZER BOOKING APP :** State Roads, Buildings, and Cinematography Minister Komatireddy Venkat Reddy inaugurated the "Fertilizer Booking App" in Nalgonda alongside District Collector B. Chandrashekhar. The minister assured seamless fertilizer supply for the monsoon season and explained that farmers can use the app to check fertilizer information and book urea by registering their land passbooks and crop details. PTC/NLG 6



**SIR-2026 :** Telangana Chief Electoral Officer Sudarshan Reddy directed officials to strictly implement the Special Intensive Revision (SIR) 2026 to ensure an error-free, transparent voters' list. Dismissing rumors about the closure of new voter registrations, he clarified that Booth Level Officers will distribute enumeration forms door-to-door starting June 25. New voters can register using these forms until July 25, with around 80 percent of mapping already completed in many areas. Various government-issued documents will be accepted for verification. The election commission will efficiently execute all scheduled activities ahead of publishing the final electoral roll on October 1. PTC/HYD 9

**RAMCHANDER RAO :** BJP State President N.Ramchander Rao accused Telangana Chief Minister Revanth Reddy of spreading false propaganda against

Union Minister Kishan Reddy to conceal a massive Singareni coal scam. Speaking at a media briefing, where industrialist Phani Kumar joined the party, Rao criticized the state government for using police to block a BJP fact-finding committee investigating the alleged disappearance of 45 lakh metric tonnes of coal. PTC/HYD 6

**LAXMAN** : Dr K. Laxman, Rajya Sabha Member, today said that the last twelve years under the leadership of Prime Minister Narendra Modi have witnessed unprecedented progress in welfare, infrastructure development, women's empowerment and transparent governance. Addressing the 'VARTA' Media Interaction Programme organized by the Press Information Bureau, Hyderabad, Dr Laxman highlighted flagship initiatives such as Pradhan Mantri Awas Yojana, PM SVANidhi, PM Mudra Yojana, Pradhan Mantri Ujjwala Yojana, Ayushman Bharat and Pradhan Mantri Jan Dhan Yojana, which have improved the lives of crores of people, particularly the poor, women and marginalized sections. PTC/HYD 9

**DANASARI SEETHAKKA :** Telangana Women and Child Welfare Minister Dr. Danasari Anasuya Seethakka inaugurated a state-level conference in Hyderabad on Mission Vatsalya, Saksham Anganwadi, and Mission Shakti. She urged officials to work responsibly to eliminate child marriages and abuse, transforming Telangana into a safer state. Emphasizing the significance of Mission Vatsalya for vulnerable and orphaned children, she instructed authorities to respond promptly to incidents and provide sensitive counseling to victims. PTC/HYD 7



**BC HOSTELS:** BC Welfare Minister Ponnam Prabhakar chaired a comprehensive review meeting at Praja Bhavan with department officials and BC Study Circle directors. He directed officials to reform study circles to maximize employment opportunities and focus on enhancing conditions at BC hostels by implementing strict diet menus, conducting health checks, and maintaining hygiene. Additionally,

he emphasized resolving pending welfare applications and organizing a traditional occupations exhibition in July. PTC/HYD 7

**SAREE DISTRIBUTION :** The Indira Mahila Shakti Saree Distribution Programme was held at Banjara Bhavan, Hyderabad, with Telangana Minister Sri Mohammed Azharuddin attending as the Chief Guest. He reaffirmed the state government's commitment to women's empowerment under Chief Minister A. Revanth Reddy. The event, attended by Rajya Sabha MP Sri Anil Kumar Yadav, Khairatabad MLA Sri Danam Nagender, and other officials, concluded with saree distribution and meaningful interaction with numerous women beneficiaries. PTC/HYD 7

**LOK ADALAT:** A National Lok Adalat was held at the Mahabubabad District Court premises, amicably resolving 779 cases under the supervision of senior and junior civil judges. The settled disputes included 333 criminal cases, one civil case, 8 motor vehicle accident claim cases, and 629 summary traffic cases. Additionally, a total compensation of ₹34.20 lakh was awarded to the accident victims, highlighting Lok Adalat as a swift, cost-effective resolution platform.PTC/MBBD

**D.K. ARUNA** : Mahabubnagar MP D.K. Aruna urged citizens to plant a sapling in every household yard under the "Amma Peru Na" initiative. Participating in a Swachh Bharat event at a girls' high school in Kothakota, Wanaparthy district, she planted trees with students and inspected school infrastructure. She highlighted central government schemes like rural sanitation drives and "Beti Bachao-Beti Padhao," which empower girls through education, sharing that she also studied in government schools. PTC/MBBN 7

**HEADLINES:**

1. President Murmu, PM Modi, Launch Projects Worth Over ₹47,000 Crore at Rairangpur in Orissa .

2. NTA Conducts Nationwide Security Mock Drill Ahead of NEET-UG 2026 Re-Exam.

3. Grand International Yoga Day Event Held at Secunderabad Parade Grounds.

4. Telangana CEO Directs Strict Implementation of Special Intensive Revision 2026.

5. Minister Seethakka Inaugurates Women and Child Welfare Conference in Hyderabad.

**ORDER:**

PM ODISHA VISIT – NEET-UG 2026 – FDC – AMIT SHAH – LAXMAN –

**BREAK**

INTERNATIONAL YOGA DAY – YOGA DAY- SIR-2026 – DANASARI SEETHAKKA – KTR – FERTILIZER BOOKING APP – RAMACHANDER RAO –BC HOSTELS – SAREE DISTRIBUTION – LOK ADALAT – D.K. ARUNA – OTHER ITEMS IF ANY……